# కారం... కారం... కారం...

రచన :
"శతతార"

ఒకరికి కారం తక్కువ, మరొకరికి కారం ఎక్కువ కావాలి. బుజ్జిగాడు, వాడి అక్క మంజూ వాదన మొదలెట్టారు. చిలికి చిలికి గాలి వాన కాబోతోంది వాళ్ళ వాదన. అప్పుడే బస్సు దిగిన తాతయ్య రంగంలో ప్రవేశించాడు.

తాతయ్యముందు 'హియరింగ్' అయిపోయింది.

'కారం, కారం, కారం ... ఈ కారాన్ని మొన్న కాశీ వెళ్ళినప్పుడు వదిలేసి మరీ వచ్చాను' తాతయ్య మొదలు పెట్టాడు.

'అయ్యో! పాపం! ఒక కేజీ వుంటుందా తాతయ్యా! అమ్మతో చెప్పి రెండు కేజీల కారం ఇప్పిస్తాను బాధపడకు'' అన్నాడు బుజ్జిగాడు.

'అదికాదురా బుజ్జినాయనా! వదిలెయ్యడం అంటే కారం తినడం మానెయ్యడమన్న మాట'.

'అన్నం తినడం మానేస్తే బోలెడు మిగులుతుంది తాతయ్యా! అంది మంజూ వెటకారంగా.

'కారం సంగతి నీకేం తెలుసే పిల్లకాకి! ఈ భూలోకంలో కారం పాత్ర చాలా పెద్దది'.

'ఫ్యారెక్స్' డబ్బా చాలా పెద్దదా, తాతయ్యా!' మంజు అడ్డు తగిలింది.

'చెప్పేది కడతేర వినాలి, నీకు తెలిసిన కారం మిరపకాయ కారం ఒక్కటే' ఇలా అంటూవుండగా రఘు ప్రవేశించాడు.

'అసలు ఈ కారం సృష్టి స్థితి, లయాలకు మూలం. కారం నీరువంటిది ఏరంగు కలిస్తే ఆ రంగుగానే మారిపోతుంది నీరు. కారం కూడా త్రేతాయుగం నుంచి శ్రీమన్నారాయణుడు అవతరించినప్పుడల్లా తనపేరుకు ముందు శ్రీకా అంతే దీనికి తనది అంటూ ఒకరుచి లేదు'.

మధ్యలో అడ్డుతగిలాడు రఘు

'విడ్డూరం కాకపోతే ఈ మాత్రానికి కారాన్ని భగవంతుడితో పోల్చేశావు తాతయ్యా!'

'చెప్పేదివినరా బాలయ్యా! ఓంకారంతోనే సృష్టి మొదలయింది. ఇంకా చెప్పాలంటే శ్రీకారం ముల్లోకాలలోనూ మచ్చలేని మహారాజని అనిపించుకున్న శ్రీరాముడి పేరుతో శ్రీకారం విలువపుంజుకుంది. అప్పటినుంచే మహాగ్రంథరచనలన్నీ శ్రీకారంతో మొదలయ్యాయి.



రాన్ని వుంచుకున్నాడు. భాషకి అలంకారం తెనుగు నుడికారం, అంతే కాకుండా ఉపకారం కూడా ఈ మంచికారాల కోవకి చెందినదే. కాని, అప్పుడప్పుడు మొగలి పువ్వులో విష నాగు మాదిరి వుపకారంలో అపకారం పొంచి వుంటుంది. దృష్టాంతంగా కుక్కపని చేసిన గాడిద కథ చెప్పుకోవచ్చు. ఇనుము మనిషికి ఉపకారం చేయబోయి సమ్మెటపెట్టు కాస్తుంది. కారం కొండొకచో ఆకాశగంగ చందాన 'క్వాలిటీ'లో దిగజారడం కూడా కద్దు. అధికారంలో కకారం ఎక్కువయి అధికకారం వల్ల కళ్ళకినీటి పొరదాపురిస్తుంది. అప్పుడు కళ్లు మసక బారి దృష్టి సరిగా ఆనదు.

ఇంకా చెప్పాలంటే మమకారం. ఇది బట్టలోను, పూలదండలోనూ దారంలాటిది. అమ్మ తను గంజి త్రాగైనా బిడ్డకి పాలిచ్చి పెంచుతుంది. ఎంతవరకూ అంటే, బిడ్డ 'తనంతటివాడు తను' అనుకొని ఎగిరిపోయేంత వరకూను.

అప్పుడే తలెత్తుతుంది మరో కారం. అది అహంకారం. ఈ అహంకారం కొంతవరకు మనిషిని నిలబెడుతుందని చెప్పుకోవచ్చు. కాని, కాస్త సూరాకారం పాలు ఎక్కువయి దురహంకారంగా మారితే మాత్రం చీదేస్తుంది. దురహంకారం కారణంగా సామ్రాజ్యాలు కూలిపోయిన ఉదంతాలు చరిత్ర చెబుతుంది. నందవంశం నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకుపోయింది ఈ దురహంకారం వల్లనే. కురుసార్వభౌముడు కూలిపోయాడంటే మదహంకారం మదాంధతే కారణం. చీకటిట్లో దొంగలాగ మానవ మస్తిష్కంలో ప్రవేశిస్తుంది. తాత్రలో నిప్పురవ్వమాదిరి బుర్రలో చోటు చేసుకొని పైశాచిక మార్గంలో ప్రళయాన్ని సృష్టిస్తుంది. భస్మాసురుడు తన వేలితో తనకన్నే పొడుచుకున్నాడు. తనెక్కిన కొమ్మ తనే నరుక్కుంటున్నాడు మానవుడు దురహంకారాన్ని కనుకో లేని మూర్ఖత్వంతో' బుజ్జిగాడిఅమ్మ తెచ్చిన మజ్జిగగ్లాసు తాతయ్య నోటికి స్పీడుబ్రేకర్‌లా పనిచేసింది.

అప్పటికే రఘు గదిలోకి, బుజ్జీ, మంజూ నిద్రలోకి నిష్క్రమించారు.





Phone Office : 252 Resi : 352

GAJALAKSHMI & CO.

CARPET & Art SILK MERCHANTS

P. B. No. 54

BHAVANI - 638 301.

Samples Free:

Wanted Agents to Book orders for our Cotton & Silk Carpets,

Bedsheets & Silk Sarees and Silk Bedsheets on Liberal Commission.

Apply For Terms.